క్లుప్తంగా

నాట్కో ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శిక్షణ



పర్వేదులలో కోచింగ్ ఇస్తున్న వలంటీర్

నాగార్జునసాగర్ : గురుకుల ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు స్థానిక నాట్కోఫార్మసీ లిమిటెడ్ వారి నాట్కో ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఉపాధ్యాయ వలంటీర్లతో ఇప్పిస్తున్నారు. పెద్దవూర, తిరుమలగిరి(సాగర్) మండల పరిధిలోని (పర్వేదుల) తంగెళ్లతండా, చింతపాలెం గ్రామాల్లో సాయంత్రం తరగతులు నిర్వహిస్తున్నారు. సుమారు 120మంది విద్యార్థులు ఈ తరగతులకు హాజరవుతున్నారు. వీరికి న్యూట్రిషన్ ఫుడ్, చదువుకునేందుకు స్టడీ మెటీరియల్‌ను అందజేస్తున్నారు. ఈ ఉచిత కోచింగ్ ద్వారా గతేడాది సుమారుగా 100మందికి పైగా పిల్లలకు గురుకులాల్లో సీట్లు వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు.

పేద ఆర్యవైశ్య మహిళలకు పెన్షన్ల పంపిణీ

మిర్యాలగూడ టౌన్ : స్థానిక వాసవి భవనంలో వాసవి, వనిత, వనిత కుసుమాంబ క్లబ్‌ల ఆధ్వర్యంలో 30మంది పేద ఆర్యవైశ్య మహిళలకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ వి104ఏ రీజియన్ –6 చైర్మన్ రాయపూడి భవాని, రీజియన్ కార్యదర్శి తిరునగరు పద్మావతి మాట్లాడుతూ ఆయా క్లబ్‌లకు సంబంధించిన దాతలు తిరునగరు రోజారాణి, కొండూరు ఇందిరాల సహకారంతో తమ వంతుగా పెన్షన్ రూపంలో పేద ఆర్యవైశ్యులకు సాయం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ రీజియన్ ఎక్స్‌టెన్షన్ చైర్మన్ వీరవెల్లి పద్మావతి, జోన్ చైర్మన్ భోనగిరి లావణ్య, వనిత క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు రమాదేవి, గుండా లక్ష్మి, కోశాధికారి గౌరు లలిత పాల్గొన్నారు.

సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

మిర్యాలగూడ అర్బన్ : ఈ నెల 17 నుంచి తలపెట్టిన విద్యుత్ ఉద్యోగుల సమ్మె వాల్ పోస్టర్‌ను సోమవారం వేతన సవరణ జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక ట్రాన్స్‌కో కార్యాలయంలో ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మారం శ్రీనివాస్, డీఈ వెంకటేశ్వర్లు, సోమాచారి, వెంకటేశ్వర్లు, నిఖిత, పాండురంగ, కృష్ణారెడ్డి, భాస్కర్, నరసింహ, సీతారాములు, శివరామకృష్ణ, పద్మ, అంజు, కవిత, ఫాతిమ, భార్గవి పాల్గొన్నారు.

డిండి తహసీల్దార్‌గా చంద్రశేఖర్

డిండి : మండల నూతన తహసీల్దార్‌గా కుందేటి చంద్రశేఖర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కొండమల్లేపల్లి తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్ డిండికి ఎఫ్ఏసీ తహసీల్దార్‌గా రావడంతో ఇక్కడ పని చేస్తున్న డిప్యూటీ తహసీల్దార్ ప్రశాంత్ కొండమల్లేపల్లి తహసీల్దార్ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు.

పెద్దఅడిశర్లపల్లి తహసీల్దార్‌గా లాల్‌బహదూర్

పెద్దఅడిశర్లపల్లి : పెద్దఅడిశర్లపల్లి తహసీల్దార్‌గా లాల్‌బహదూర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నాంపల్లి తహసీల్దార్ పనిచేసి ఇక్కడికి బదిలీపై రాగా ఇక్కడ పనిచేసిన అంజనేయులు నాంపల్లికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులున్నారు.

రంజాన్ కిట్ల పంపిణీ

మిర్యాలగూడ : పవిత్ర రంజాన్ సందర్భంగా మిర్యాలగూడ మండలంలోని శ్రీనివాస్‌నగర్ గ్రామపంచాయతీ పరిధి గూబిలి కాలనీలో సోమవారం సర్పంచ్ వెంకటరమణచౌదరి ఆధ్వర్యంలో పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ భోగవెల్లి వెంకటరమణచౌదరి మాట్లాడుతూ పవిత్రరంజాన్ మాసంలో గూబిలి కాలనీకి చెందిన 50పేద ముస్లింకుటుంబాలకు 10కిలోల బియ్యం, రూ.300 చొప్పున అందజేసినట్లు తెలిపారు. రంజాన్ ఉపవాస దీక్షలను క్రమశిక్షణతో, భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి ఎండి.షోయబ్, ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

మిర్యాలగూడ : మిర్యాలగూడ మండలంలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన ఉగ్గిడి అంజయ్యకు రూ.33వేలు, నిమ్మల అరవింద్‌కు రూ.18వేల విలువగ సీఎం సహాయ నిధి చెక్కులు మంజూరు కాగా సోమవారం మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి సహకారంతో మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీపీఎం మండల కార్యదర్శి రవినాయక్, జిల్లా నాయకులు వినోద్‌నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా పారిశుద్ధ్యం

- దేవరకొండలోని పలు కాలనీల్లో రోడ్లపై పారుతున్న మురుగు
- సమస్య పరిష్కరించాలని ప్రజల వేడుకోలు



దేవరకొండ బీఎస్‌ఆర్ కాలనీలో చెత్తాచెదారంతో నిండిన రహదారి

దేవరకొండ : దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీల్లో పారిశుద్ధ్య సమస్య వేధిస్తోంది. పట్టణంలోని పలు కాలనీల్లో పారిశుద్ధ్య సమస్య జఠిలంగా మారడంతో మురుగు నీరు ఒక్కచోటకు పేరుకుపోతుంది. దీంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ఆయా కాలనీల్లో పారిశుద్ధ్య నిర్వహణకు సంబంధిత మున్సిపల్ అధికారులు చర్యలు చేపడుతున్నా సమస్య మళ్లీ మొదటికే వస్తుంది. కొన్ని కాలనీల్లో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారడంతో ఇళ్లలో నుంచి వెళ్లే మురుగు నీరు అంతర్గత రోడ్లపై పారుతోంది. దీంతో దుర్గంధం వెదజల్లుతుందని ఆయా కాలనీల వాసులు వాపోతున్నారు. పట్టణంలోని గాంధీనగర్, బీఎస్‌ఆర్ కాలనీతో పాటు మరికొన్ని కాలనీల్లో డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని పలువురు పేర్కొంటున్నారు. దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలో చెత్త సేకరణ వాహనాల ద్వారా నిత్యం వేల టన్నుల చెత్తను తరలిస్తున్నారు. చెత్తనంతా డంపింగ్ యార్డులకు తరలించినా సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. పట్టణంలోని పలు చోట్ల అంతర్గత రహదారులపై మురుగు నీరు పారుతుండడంతో ద్విచక్ర వాహనదారులు,పాదాచారులు సైతం ఇబ్బందులు ఎదుర్కొవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

పేరుకుపోతున్న చెత్తాచెదారం

ప్రతి రోజు మున్సిపల్ సిబ్బంది చెత్తాచెదారాన్ని తొలగిస్తున్నప్పటికీ కొన్ని కాలనీల్లో చెత్తాచెదారం పేరుకుపోతుంది. ఓ వైపు అధికారులు ప్లాస్టిక్ కవర్లను వినియోగించకూడదంటూ తనిఖీలు నిర్వహించి జరిమానాలు విధిస్తున్నా కుప్పలు..తెప్పలుగా ప్లాస్టిక్ కవర్లు దర్శనమిస్తున్నాయి. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో సంబంధిత మున్సిపల్ అధికారులు పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



గాంధీనగర్‌లో రోడ్డుపై పారుతున్న మురుగు

ప్రత్యేక బృందాల ద్వారా సమస్య పరిష్కారం



పారిశుద్ధ్య నిర్వహణకు గాను దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలో ప్రత్యేకంగా బృందాలను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తున్నాం. ఇప్పటికే ప్లాస్టిక్ కవర్లను నిషేధించడంలో భాగంగా వినియోగదారులకు, ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు జరిమానాలు సైతం విధిస్తున్నాం. మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్య సమస్యకు పకడ్బందీగా ప్రణాళికలు రూపొందించాం. ప్రతి నిత్యం పారిశుద్ధ్య సిబ్బంది ఆయా కాలనీల్లో మురుగు కాల్వలు శుభ్రం చేస్తున్నారు. పట్టణ ప్రజలు చెత్తా, చెదారం రోడ్లపై పడవేయకుండా చెత్త సేకరణకు వచ్చే వాహనాల్లో మాత్రమే తడి, పొడి చెత్తను వేరు చేసి అందించాలి. .

– వెంకటయ్య, మున్సిపల్ కమిషనర్, దేవరకొండ

ఆత్మీయ సమ్మేళనానికి పార్టీ శ్రేణులు తరలిరావాలి

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : ఈనెల 13న నిర్వహించనున్న దేవరకొండ మండల, పట్టణ ఆత్మీయ సమ్మేళనానికి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ పిలుపునిచ్చారు. సోమవారం దేవరకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన దేవరకొండ మండల, పట్టణ బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆత్మీయ సమ్మేళనాన్ని దేవరకొండలోని సాయిరమ్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించ నున్నట్లు ఆయన తెలిపారు. మొదటగా పట్టణంలోని బస్టాండ్ నుంచి ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. రానున్న రోజుల్లో దేశ రాజకీయాల్లో బీఆర్ఎస్ క్రియాశీలక పాత్ర పోషించనుందన్నారు. మోదీ హటావో.. దేశ్ కో బచావో నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆయన పార్టీ శ్రేణులను కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షుడు టీవీఎన్ రెడ్డి, పున్న వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ్మ,ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్,జెడ్పీటీసీ మారుపాకుల అరుణసురేష్‌గౌడ్, వైస్ ఎంపీపీ సుభాష్, హన్మంతు వెంకటేష్‌గౌడ్, రహత్‌అలీ, నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట



ఇబ్రహీంపేటలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

హాలియా : మైనార్టీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపేటలో ఎమ్మెల్సీ ద్వారా మంజూరైన సీడీపీ నిధులు రూ.5లక్షల వ్యయంతో ఈద్గా(ఖబ్రస్తాన్) నుంచి నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గత ప్రభుత్వాలు ముస్లింలను కేవలం ఓటు బ్యాంకుగానే వినియోగించుకున్నారు తప్ప వారి సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం, కౌన్సిలర్లు అనుపమానరేందర్‌రెడ్డి, వజ్ర వెంకట్‌రెడ్డి, వెంకటయ్య, శ్రీనివాస్, ప్రసాద్‌నాయక్, కోఆప్షన్ సభ్యుడు సైదులు, డైరెక్టర్ శ్రీనివాస్‌గౌడ్, మండల సర్పంచ్‌లఫోరం అధ్యక్షుడు వద్దిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మండల కోఆప్షన్ షేక్ మున్నా, మాజీ ఎంపీపీ పెద్దిరాజు, మైనార్టీ సంఘం నాయకులు అబ్దుల్ హలీం, అక్బర్‌ఖాన్ ఆంజాద్‌ఖాన్, హుస్సేన్, మైహిముద్, జహంగీర్, అన్వర్‌ఖాన్, యాకూబ్, మౌలానా గౌస్, జలీల్‌ఖాన్, షేక్ గౌస్, జానీ, సులేమాన్ ఖాన్, నబీ, లతీఫ్, అయ్యూబ్ ఖాన్, జావిద్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలని రాస్తారోకో

మాడుగులపల్లి : ధాన్యం కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో రైతు సంఘం నాయకులతో కలిసి రైతులు సోమవారం అద్దంకి–నార్కట్‌పల్లి రహదారిని దిగ్బంధించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు దేవిరెడ్డి అశోక్‌రెడ్డి మాట్లాడుతూ.. కొనుగోళ్లను తక్షణం ప్రారంభించాలని సీఎం కేసీఆర్ ఆదేశించినా అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రోజుల తరబడి ధాన్యం ఆరబోయలేక అవస్థలు పడుతున్నా ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరించడం దారుణమన్నారు. రైతులు రహదారిని దిగ్బంధించడంతో కాసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండలాధ్యక్షుడు దేవిరెడ్డి మల్లారెడ్డి, కార్యదర్శి కుంచెం వెంకన్న, నాయకులు పుల్లెంల శ్రీకర్, అల్లుబెల్లి నర్సిరెడ్డి, కృష్ణయ్య, రవి, పందు, లక్ష్మీనారాయణ, నారాయణరెడ్డి, చంద్రయ్య, రైతులు పాల్గొన్నారు.



రహదారిపై నిరసన తెలుపుతున్న రైతు సంఘం నాయకులు, స్థానిక రైతులు

నిందితులను కఠినంగా శిక్షించాలి

మిర్యాలగూడ అర్బన్ : త్రిపురారం మండలం గుంటిపల్లి వద్ద దారుణంగా కత్తులతో పొడిచి ఇరుగు నవీన్ ను హత్య చేయడం దారుణమని, నిందుతులను కఠినంగా శిక్షించాలని డీఎస్పీ వెంకటగిరికి సోమవారం విన్నవించారు. సోమవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నవీన్ హత్యను ఖండిస్తూ నిరసన వ్యక్తం చేసిన అనంతరం ఏరియా ఆస్పత్రిలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న క్రమంలో డీఎస్పీ వెంకటగిరి అక్కడి వచ్చిన సందర్భంలో విన్నవించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చ ఏడుకొండలు, రాష్ట్ర కమిటి సభ్యులు రెమడాల పరశురాములు, నాయకులు పోలే రవి, శ్రీను, మల్లయ్య, పాపారావు, వెంకన్న, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

తోట సౌజన్యకు ఆరోగ్య సేవా రత్న అవార్డు

హాలియా : మండలంలోని కొట్టాల గ్రామానికి చెందిన తోట సౌజన్య ట్రెడీషనల్ మెడిసిన్ ఎక్స్‌లెన్సీ అవార్డు, ఆరోగ్య రత్న అవార్డు దక్కించుకున్నారు. వరల్డ్ హెల్త్ డే సందర్భంగా పబ్లిక్ హెల్త్ కేర్ కౌన్సిల్ వారు అన్ని రకాల ట్రెడీషనల్ వెస్టర్న్, ఇంటిగ్రేటెడ్ మెడికల్ ప్రాక్టీస్‌లను గుర్తించి వారిలో ఎంపిక చేసిన వారికి పొట్టి శ్రీరాములు యూనివర్శిటీ హైదరాబాద్‌లో ఆదివారం అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించారు. ఇందులో భాగంగా గత కొన్నేళ్లుగా సంప్రదాయ ఆయుర్వేద, ఆక్యుపంక్చర్ వైద్యరంగంలో రాణిస్తున్న కొట్టాల గ్రామానికి చెందిన తోట సౌజన్యకు ట్రెడీషనల్ మెడిసిన్ ఎక్స్‌లెన్సీ అవార్డు, ఆరోగ్య సేవా రత్న అవార్డును అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డైరెక్టర్ జనరల్ గ్లోబల్ ఫెడరేషన్ డాక్టర్ దేశ్వ్రియ విజేటుంగే, చీఫ్ అడ్వైసర్ ఆఫ్ పీహెచ్‌సీసీ ప్రకాష్‌రావు, ప్రొఫెసర్ డాక్టర్ పి. యస్. సాగర్, సయ్యద్ ఇలిమాస్ అహ్మద్, సురభి వాణి, డాక్టర్ చమన్లాల్ సింగ్ పాల్గొన్నారు.



అవార్డు అందుకుంటున్న తోట సౌజన్య

రెండో విడత గొర్రెల పంపిణీపై అవగాహన



అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

అడవిదేవులపల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత ప్రతిష్టాత్మకంగా చేపట్టే గొర్రెల పంపిణీపై స్థానిక రైతు వేదికలో పశువైద్యాధికారి డాక్టర్ పరశురాములు ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీపీ ధనావత్ బాలాజీ నాయక్ పాల్గొని మట్లాడారు. ప్రభుత్వం మొదటి విడతలో మండలానికి 275యూనిట్లు మంజూరు చేస్తే అందరికీ గొర్రెలను పంపిణీ చేసినట్లు, రెండో విడతలో మరో 275యూనిట్లు వచ్చే అవకాశం ఉన్నందున లబ్ధిదారులు ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు, బ్యాంకు వివరాలు, కుల ధ్రువీకరణ పత్రాలను తప్పనిసరిగా అందుబాటులోకి ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కుర్ర సేవ్యానాయక్, ఎంపీడీఓ మసూద్ షరీఫ్, ఇన్‌చార్జ్ మండల తహసీల్దార్ రఘు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కొత్త మర్రెడ్డి, ఎంపీటీసీ పేర్ల లింగయ్య యాదవ్, సహాయ పశువైద్యాధికారి రామకోటిలతో పాటు పలువురు లబ్ధిదారులు తదితరులున్నారు.

యువజన కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్

దేవరకొండ : ప్రభుత్వం టీఎస్‌పీఎస్సీని వెంటనే ప్రక్షాళన చేయాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కొర్ర రాంసింగ్, నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ డిమాండ్ చేశారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ పిలుపు మేరకు సోమవారం దేవరకొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి యువజన కాంగ్రెస్ నాయకులు యత్నించారు. విషయం తెలుసుకున్న పోలీసులు వారిని అడ్డుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ కాలుజారి కింద పడడంతో ఆయనకు స్వల్ప గాయాలయ్యాయి. దీంతో దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రథమ చికిత్స అనంతరం వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఎస్‌పీఎస్సీ, పదో తరగతి ప్రశ్న పత్రాల లీకేజీ ఘటనపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఎందుకు స్పందిచడం లేదంటూ వారు ప్రశ్నించారు. లీకేజీల వ్యవహారంలో ప్రభుత్వమే బాధ్యత వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు కొర్ర నాగరాజు, కొంగ్ర సుజిత్, రమేష్, రాజు, నగేష్, సుభాష్, నాగార్జున, హరి, కుమార్, కార్తీక్, సీతారాం పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ముట్టడికి యత్నం

హాలియా : యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి, రాష్ట్ర ఇన్‌చార్జ్‌లు సురభి, జి. రమేశ్ బాబు ఆదేశాల మేరకు యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌనీ రాజారమేష్ యాదవ్ నేతృత్వంలో ఆ సంఘం నాయకులు సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు ముట్టడికి యత్నించారు. విషయం తెలుసుకున్న హాలియా పోలీసులు యువజన కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌనీ రాజారమేష్ యాదవ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు పగడాల నాగరాజు యాదవ్, ఉపాధ్యక్షుడు మేరావత్ మునినాయక్, సతీష్, మురళి, అంజి, శ్రీకాంత్, నరసింహ, బొంగరాల ఏసురాజు, మహేష్, నితిన్, సూర్యచంద్ర, ఆనంద్, వెంకటేశ్వర్లు, ప్రకాష్, విజయ్ ఉన్నారు.

మిర్యాలగూడ : టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీలపై రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ముట్టడికి వెళ్తున్న దామరచర్ల మండల యువజన కాంగ్రెస్ నాయకులను పోలీసులు సోమవారం ముందస్తుగా అరెస్ట్ చేసి వాడపల్లి స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా మండల యువజన కాంగ్రెస్ నాయకులు మునోతు ఆనంద్‌నాయక్ మాట్లాడుతూ అరెస్ట్‌లతో ఉద్యమాలను అడ్డుకోలేరని, సీఎం కేసీఆర్ నియంత పాలనను తరిమికొట్టడానికి కృషిచేయాలన్నారు.



దేవరకొండ పోలీస్ స్టేషన్‌లో అరెస్టయిన యువజన కాంగ్రెస్ నాయకులు



హాలియా : గౌనీ రాజారమేష్ యాదవ్‌ను అరెస్టు చేస్తున్న పోలీసులు

మిర్యాలగూడ అర్బన్ : పదో తరగతి పేపర్ లీకేజీపై ఎమ్మెల్యేలు స్పందించకపోవడంపై యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి, రాష్ట్ర ఇన్‌చార్జ్‌లు సురభి, రమేశ్‌బాబుల ఆదేశాలతో ఆయా ఎమ్మెల్యే క్యాంపుల ముట్టడికి పిలుపునివ్వడంతో స్థానిక యువజన కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్ట్ చేసి టూటౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో నాయకులు అర్జున్, షేక్ ఇమ్రాన్, సతీష్ నాయుడు, అజయ్ తదితరులున్నారు.

వేములపల్లి : టీఎస్‌పీఎస్సీ పేపర్ల లీకేజీలపై నిరసన వ్యక్తం చేసేందుకుగాను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ముట్టడికి వెళ్తున్న ఎన్ఎస్‌యూఐ నాయకులను సోమవారం పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర నాయకుడు బొంగర్ల వినోద్ మాట్లాడారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పుట్టల జాన్, బొంగర్ల వినోద్, హరికృష్ణ, దయాకర్, మహేష్, అశోక్, చంటి, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

ప్రయాణికులకు పెరుగన్నం, పులిహోర పంపిణీ



పులిహోర, పెరుగన్నం పంపిణీ చేస్తున్న వాసవి క్లబ్ సభ్యులు

మిర్యాలగూడ టౌన్ : వాసవి ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ 104ఏ రీజియన్ చైర్మన్ మాశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద క్లబ్ కోఆర్డినేటర్ మిర్యాల శత్రయ్య–పద్మ దంపతుల పెళ్లి రోజు సందర్భంగా ప్రయాణికులకు పెరుగన్నం, పులిహోర ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఆఫీసర్ లకుమారపు పాండు రంగయ్య, రీజియన్ చైర్మన్ మాశెట్టి శ్రీనివాస్, ఎక్స్‌టెన్షన్ చైర్మన్ ఎం. శ్రీనివాస్, జోన్ చైర్మన్ శ్రీనివాసులు, రేపాల వేదశ్రీ, సతీష్, వాసవి క్లబ్ గ్రేటర్ కపుల్స్ వనిత, డీఎం పాల్ పాల్గొన్నారు.

పావుల వడ్డీ రుణాలను అందించాలి

మిర్యాలగూడ టౌన్ : రైతులకు రుణ మాఫీ, మహిళా సంఘాలకు పావలా వడ్డీ రుణాలను అందించాలని డిమాండ్ చేస్తూ సోమవారం పట్టణంలోని సీతారాంపురంలో మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్ ఫ్లెక్సీ ప్రదర్శించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు రూ.లక్ష వరకు రుణాలను మాఫీ చేస్తామని, సమభావన సంఘాలకు పావలా వడ్డీ రుణాలను ఇస్తామని చెప్పి నేటి వరకు కూడా రైతులకు రుణమాఫీ , మహిళా సంఘాలకు పావలా వడ్డీ రుణాలు ఇవ్వలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీసి సంఘం నాయకులు మురళియాదవ్, కవిత, కందిబండ నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

పాల్వాయిలో ఇఫ్తార్ విందు

గుర్రంపోడు : మండలంలోని పాల్వాయి గ్రామంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్‌రెడ్డి సోమవారం సాయంత్రం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గట్టుపల్లి నిర్మలా మణిపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వెంకటాపురం అచ్చాలు, బైరెడ్డి సత్యనారాయణ, శ్రీరాములు, మేకల వెంకన్న , మైనార్టీ నాయకులు మోజ్, దస్తగిరి, జకీర్, సయ్యద్ పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలు, నాయకులు

తహసీల్దార్‌కు వినతి

చింతపల్లి : మండల పరిధిలోని కుర్మేడు రెవెన్యూ పరిధిలో గొల్లపల్లి గ్రామపంచాయతీలో ఉన్న సర్వే నంబర్ 229, 230లో మిగులు భూమిని గ్రామపంచాయతీకి కేటాయించాలని కోరుతూ సోమవారం తహసీల్దార్ విశాలాక్షికి పలువురు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని మిగులు భూమిని గ్రామపంచాయతీ భవనం, పాఠశాల భవనం, క్రీడా మైదానానికి కేటాయించాలని కోరారు. గ్రామంలో ప్రస్తుతం ఎక్కడా ప్రభుత్వ భూమి లేనికారణంగా అభివృద్ధి కుంటుపడుతుందని పేర్కొన్నారు. 229, 230లో మిగిలిన భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని గ్రామపంచాయతీకి కేటాయించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో సర్పంచ్ దార్ల విశ్వనాథం, ఉప సర్పంచ్ ప్రేమలత, శ్రీను, వెంకటయ్య ఉన్నారు.

చలివేంద్రం ప్రారంభం

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఎదురుగా శ్రీ సాయి స్టోన్ క్రషర్, మహాలక్ష్మి స్టోన్ క్రషర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం రైతు బంధు సమన్వయ సమితి అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పస్నూరి యుగేందర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, శ్రీను, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సిబ్బంది సేవలు వెలకట్టలేనివి



పెద్దవూర : సంగారంలో సహపంక్తి భోజనాలు చేస్తున్న బీజేపీ మహిళా మోర్చా నాయకులు

మాడుగులపల్లి : అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తల సేవలు వెలకట్టలేనివని బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు సరిత అన్నారు. మండల కేంద్రంలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో సోమవారం అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలకు విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సరిత హాజరై వారితో కలిసి భోజనం చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇందిరా, నరసింహ, జాన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ నర్సింహగౌడ్ పాల్గొన్నారు.

తెలంగాణలో బీజేపీదే అధికారం

పెద్దవూర : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీలో అధికారాన్ని చేపట్టబోతుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఏరుకొండ నర్సింహ అన్నారు. సోమవారం మండలంలోని సంగారం గ్రామంలోని బూత్ నంబర్ 69లో బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో సహపంక్తి భోజనాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఏరుకొండ నరసింహ, పద్మ, సంగారం తిరుపతయ్య, స్వాతి, నాగమ్మ, వెంకటమ్మ, కళమ్మ, స్వప్న, విజయ, పార్వతి, అలివేలు పాల్గొన్నారు.

త్రిపురారం : మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులు ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలకు బీజేపీ జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి సింగం జ్యోతి అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు నర్సింగ్ యాదగిరి, సైదలు, సంతోష్, శ్రీనివాస్ రెడ్డి,జగదీశ్, గోపి, సైదులు, వెంకన్న, రామకృష్ణ పాల్గొన్నారు.

కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరం

మిర్యాలగూడ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు శిబిరం కొనసాగుతుంది. పట్టణంలోని ప్రకాశ్‌నగర్, బంగారుగడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారీగా రెండు విభాగాలుగా, వార్డుల వారీగా విభజించి కంటి వెలుగు శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. పట్టణంలో ఇప్పటివరకు 14 వార్డుల్లో కంటి వెలుగు కార్యక్రమం పూర్తయింది. బంగారుగడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కొనసాగుతున్న కంటి వెలుగు టీం –ఎ పరిధిలో ప్రస్తుతం శాంతినగర్‌లోని 28వ వార్డులో ముమ్మరంగా సాగుతుంది. ఈ వార్డులో 1212 మందికి వైద్య సేవలు అందించాలని లక్ష్యం పెట్టుకోగా సోమవారం నాటికి 850 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ప్రతి రోజు 200 నుంచి 300 మందికి వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ శిబిరంలో డాక్టర్ ఏఎం.వైష్ణవి, పీఎంఓ ఎండీ.జాఫర్, పీహెచ్ఎన్ఓ శారదకుమారి, డీఈఓ పి.సంజన ఆధ్వర్యంలో వైద్య సేవలు అందిస్తున్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం కె.సంధ్యారాణి, శోభారాణి, ఆశాలు నాగమణి, జ్యోస్న, జ్యోతి, ఉమా, సుభాసిని, ఆర్పీలు ప్రసన్న, సరిత పాల్గొన్నారు.



మిర్యాలగూడ : కంటి వెలుగు శిబిరంలో పరీక్షలు చేస్తున్న వైద్యులు

కంటి వెలుగు శిబిరం ప్రారంభం

అడవిదేవులపల్లి : మండలంలోని మొల్కచర్లలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ బాలాజీ నాయక్, జెడ్పీటీసీ సేవ్యానాయ్‌లు కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ షరీఫ్, మండల వైద్యాధికారి డాక్టర్ ఉపేందర్, సర్పంచ్ పెరుమళ్ల శ్రీనివాస్, ఎంపీటీసీ కుర్ర క్రాంతి కృష్ణకాంత్‌నాయక్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సూర్యానాయక్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కొత్త మర్రెడ్డి, మాజీ ఎంపీటీసీ సుమన్, మాజీ సర్పంచ్ గురువయ్య, పకీరానాయక్, కళ్యాణి, వెంకట్రాంనాయక్, జగన్, మునినాయక్, వాల్యానాయక్, రవినాయక్, పిక్లానాయక్, వెంకటాచారిలతో పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు, అంగన్‌వాడీ, పాల్గొన్నారు.

మాడుగులపల్లి : మండలంలోని దాచారం గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ బెల్లి సత్తెమ్మ అధికారులతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. తొలిరోజు 180మందికి కంటి పరీక్షలు చేసినట్లు తిప్పర్తి పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రదీప్ తెలిపారు. 27 మందికి కళ్లద్దాలు పంపిణీ చేశారు. మరో 30మందికి రీడింగ్ గ్లాసెస్ అవసరమని గుర్తించారు. ఈ నెల 14వరకు కంటి వెలుగు శిబిరం కొనసాగనుంది. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ సోమయ్య, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, ఏఎన్ఎం రమణ, ఆశకార్యకర్తలు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.